గురుకుల విద్యాలయ ప్రవేశ దరఖాస్తు గడువు పొడిగింపు | 1

నారదవర్తమాన సమాచారం:చిలకలూరిపేట:ప్రతినిధి:

గురుకుల విద్యాలయ ప్రవేశ దరఖాస్తు గడువు పొడిగింపు

చిలకలూరిపేట గురుకుల విద్యాలయాల్లో ప్రవేశ దరఖాస్తు గడువు పొడిగించినట్లు కార్యదర్శి నరసింహారావు సోమవారం పేర్కొన్నారు.విద్యాలయాల్లో 2024-25 సంవత్సరాల్లో 5వ తరగతి, 6, 7, 8తరగతుల్లో మిగిలి ఉన్న సీట్లు భర్తీ చేయడానికి ఇప్పటికే నోటిఫికేషన్ జారీ చేసినట్లు తెలిపారు.అదేవిధంగా ఏపీఆర్ జేసీ (ఇంటర్), ఏపీఆర్డీసీ (డిగ్రీ) ద్వారా కళాశాలల్లో ప్రవేశానికి దరఖాస్తు చేసే గడువు ఈనెల 5వ తేదీ వరకు పొడిగించినట్లు తెలిపారు.